జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 8 | మార్చి | 2026 | పేజీలు: 12



## చాలీచాలని వేతనాలతో విద్యారంగానికి వెలుగులు




సమగ్ర శిక్ష లో మహిళా మండల సేవలకు వందనం అభివందనం

2



# అన్ని వసతులతో

## నూతన కోర్టు భవన సముదాయం

కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ

వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయ మూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ



*కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన హాజరయ్యారు.*

3

కాలువ పూడికతీత పనులు

## వేగవంతంగా పూర్తి చేయాలి

విద్యా సంవత్సరం నాటికి పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

2



## గ్రామాభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్

ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ భవనం నిర్మాణాల పరిశీలన

డ్రైనేజీ, పారిశుధ్యంపై అధికారులకు ఆదేశాలు

99 రోజుల ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణపై సమీక్ష

2



# చాలీచాలని వేతనాలతో విద్యారంగానికి వెలుగులు

## సమగ్ర శిక్ష లో మహిళా మండల సేవలకు వందనం అభివందనం

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి గ్రామీణ ప్రాంతాల్లో విద్యారంగ అభివృద్ధికి సమగ్ర శిక్ష అభియాన్ కీలక పాత్ర పోషిస్తుంది ముఖ్యంగా కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమ కష్ట నష్టాలు పక్కనపెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న రు తక్కువ వేతలతోనే గొప్ప సేవలు అందిస్తున్న ఈ మహిళా మణుల నిజంగా  సమాజానికి ఆదర్శం. మహిళా దినోత్సవ సందర్భంగా అలాంటి కొందరి సేవలను గుర్తు చేసుకుంటూ నే అవసరం ఉంది. .

తల్లిలా తండ్రిలా విద్యార్థులను తీర్చిదిద్దిన అజంత. .... కస్తూరిబా బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్గా పనిచేస్తున్న అత్యంత విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్సీ బీఈడీ చదివిన ఆమె 2014 సంవత్సరం నుంచి కేజీబీవీపీలో సేవలందిస్తూ గత 12 సంవత్సరాలుగా నిరంతరంగా విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తున్నారు పాప నాయకత్వంలో ఇప్పటివరకు దాదాపు 11వ వ్యాఖ్యలకు విద్యార్థులు పదవ తరగతిలో 100% వచ్చినత సాధించడం విశేషం . నేడు వారి వద్ద విద్య నేర్చుకున్న వారు నేడు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా భారతీయ తపాలా బీమా శాఖ ఉద్యోగులుగా ఎందరో నర్సులుగా ఉప ప్రైవేటు స్థిర ఉపాధ్యాయ రంగంలో స్థిరపడి ఉన్నారు విద్యార్థులకు తల్లిదండ్రుల భారీ వారికి ఆత్మవిశ్వాసం నోరు పోస్తున్న ఉన్నత శిఖరాలను తీసుకెళు తున్న అజంతా సేవలు నిజంగానే ఆదర్శప్రాయం.

దివ్యాంగ పిల్లలకు భవిష్య త్తు చెబుతున్న ఐఆర్పి జయలక్ష్మి ..... సమగ్ర శిక్షలో భాగంగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు విద్యను అందించడంలో ఐఆర్పి జయలక్ష్మి కీలకపాత్ర పోషిస్తున్నారు భవిత కేంద్రాల్లో పని చేస్తూ గత 12 సంవత్సరాలుగా మానసిక వికాలాంగులకు దివ్యాంగులకు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్నా పిల్లలకు ప్రత్యేక హోదా పద్ధతిలో విద్య బోధిస్తున్నారు వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ఆమె చేస్తున్న కృషి ఎంతగా గొప్పది సేవే పరమావధిగా భావిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం ఆమె చేస్తున్న సేవలు నిజంగా స్ఫూర్తిదాయకం మహిళా దినోత్సవ వందనం అభివందనం

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు విద్య భవిష్యత్తు కోసం చేస్తున్న కృషికి అమూల్యమైనది చాలీచాలని వేతనాలతోనే విద్యారంగని గొప్ప సేవలు అందిస్తుంది ఈ మహిళా మణులకు సమాజానికి ఆదర్శం విద్యార్థుల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకిత చేసిన మహిళలకు మహిళా దినోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు







# కాలువ పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## విద్యా సంవత్సరం నాటికి పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 7:** నగరంలో చేపట్టిన కాలువ పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని 49వ డివిజన్ మార్కండేయ కాలనీలో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎన్టీపీసీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, భోజనశాల పనులను వచ్చే మే నెలలోగా పూర్తి చేసి రాబోయే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



అంతర్గాం మండలం కుందనపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, కోతుల సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణం, మైదానం సమతలీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మస్జిద్ చౌరస్తా నుంచి లింగాపూర్ వరకు చేపట్టనున్న నాలుగు లైన్ రహదారి విస్తరణ పనులకు ఆటంకంగా ఉన్న పైప్లైన్ మార్పిడి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రామగుండంలోని మండల పశువైద్యశాలలో సిబ్బంది విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి వేసవి దృష్ట్యా త్రాగునీటి సదుపాయం కల్పించాలని, స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్లు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఏఈ జావిద్తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# గ్రామాభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్

## ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ భవనం నిర్మాణాల పరిశీలన

## డ్రైనేజీ, పారిశుధ్యంపై అధికారులకు ఆదేశాలు

## 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణపై సమీక్ష

**కొడిమ్యాల, మార్చి 07,(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలో చేపడుతున్న  పనుల పురోగతిని, అభివృద్ధి పనులను  జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు,దమ్మయ్యపేట గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామపంచాయతీ భవనం, ఆంగన్వాడీ కేంద్ర భవనం తదితర నిర్మాణాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన కలెక్టర్ వాటిని శుభ్రంగా ఉంచుతూ సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపిడివో స్వరూప రాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం

**కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు**
**రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్**
**సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ**
**వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**
**కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 07 (ప్రజాజ్యోతి )

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన లో పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు.

నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు

సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్ ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.





**న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం**

ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నిష్పక్షపాతం.. నైతిక విలువలు కాపాడడం అత్యంత ముఖ్యమని ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, న్యాయ పరిపాలన, సమానత్వం, నాణ్యమైన న్యాయ సేవలు అందేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ సభ్యులు సత్యాన్ని వెలికితీసే బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు న్యాయం అందేలా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.

**సిరిసిల్ల జిల్లా సంపదకు కేంద్రం, చరిత్రకు నిలయం**

రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ పేర్కొన్నారు పెద్ద టెక్స్టైల్ పవర్ లూమ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు.

సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన పవిత్రక్షేత్రాలలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు.

సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు.

అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు.

**ల్యాప్ టాప్ లు పంపిణీ..**

జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్డ్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

**హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం**

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, × వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల - కమ్ -ఎఫ్ ఏ సి కార్యదర్శి, డిఎల్ఎస్ఎల్ శ్రీ.పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ. అజయ్ కుమార్ జాదవ్, ఆర్టీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి. కావేటి సృజన, మిస్.గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కందికట్కూర్‌లో 8న ఉచిత మెగా హెల్త్ క్యాంప్

ఇల్లంతకుంట మార్చ్ 7(ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఈ నెల 8 తేదీన ఆదివారం నాడు అపెక్స్ హాస్పిటల్ ఆద్యా చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చింతలపల్లి విజయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ క్యాంపులో పెద్దలకు: బీపీ (డీ్రా), షుగర్ మరియు ఈసీజీ (జుజ+) పరీక్షలు ఉచితంగా నిర్వహించి, గుండె, బీపీ మరియు షుగర్ వ్యాధులకు సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారని పిల్లలకు: దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలకు ప్రత్యేకంగా డాక్టర్లచే పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తారని ఆరోగ్యశ్రీ సదుపాయం: గుండె పరీక్షల్లో ఏమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే, వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయించి, ఒక సంవత్సరం వరకు మందులు కూడా ఉచితంగా అందజేయబడతాయి. కావున, గ్రామ ప్రజలందరూ ఈ క్యాంపుకు అధిక సంఖ్యలో విచ్చేసి, ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ చింతలపల్లి విజయమ్మ కోరారు స్థలం: జెడ్.పి.హెచ్.ఎస్ (గ్రా.న.నా)సమయము ఉదయం 9 గంటల నుండి



# టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ చిరుకానుక

**గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నుల పంపిణీ**

ముస్తాబాద్, మార్చి 7 ( ప్రజా జ్యోతి ):

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ పాఠశాలలో ఈరోజు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి రామారావు ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మవిశ్వాసంతో, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడేపు అనిల్, ఉపాధ్యక్షులు ఆకారం బాలచంద్రు, ముచిప్పలపల్లి సర్పంచ్ మాచేటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ తాడేపు ఎల్లం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కోమటి రాజమల్లు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎం పి పి

ఇల్లంతకుంట మార్చ్ 7(ప్రజా జ్యోతి)

ఇల్లంతకుంట మండలం పత్తికుంట పల్లె గ్రామానికి చెందిన బోడ రమణారెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లంతకుంట మండలప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి రెడ్డి అమరేందర్ రెడ్డి , పారిపెల్లి దేవేందర్ రెడ్డి , బద్దం కృష్ణా రెడ్డి , సూరు బీరయ్య, సూరు తిరుపతి, అమరేందర్ , పొట్ల మల్లేశం , గూడ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌సీసీ కేడెట్ అభిరామ్‌కు సీపీ గౌస్ ఆలం సన్మానం

**కరీంనగర్ క్రైం,మార్చి 07,ప్రజాజ్యోతి:**



కరీంనగర్కు చెందిన ఎన్సీసీ (ఆర్డీసీ) కేడెట్ అక్కినపల్లి అభిరామ్ను శనివారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నందుకు అభిరామ్ను కమిషనర్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అభిరామ్ దేశభక్తి,క్రమశిక్షణ,అంకితభావం,నిరంతర శ్రమకు నిదర్శనమని అన్నారు. చిన్న వయస్సులోనే రాష్ట్రపతి,ప్రధానమంత్రి సమక్షంలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్త మాడిశెట్టి గోపాల్,భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం,మార్చి 07,ప్రజాజ్యోతి:**



కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం రోడ్డుపై అపస్మారక స్థితిలో లభించిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి మార్చి 5వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో కలెక్టర్ ఆఫీస్ రోడ్ వద్ద రోడ్డుపై పడిపోయి ఉన్నాడు. స్థానికులు గమనించి వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, కరీంనగర్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మార్చి 6న మధ్యాహ్న సమయంలో అతను మృతి చెందాడు. ప్రస్తుతం మృతదేహాన్ని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడు లైట్ బ్లూ రంగు గీతలతో ఉన్న షర్ట్ ధరించి ఉండగా, తెల్లని వెంట్రుకలు,తెల్లని గడ్డం కలిగి బక్కగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మాసిపోయిన బట్టలతో రోడ్డుపై తిరిగే వ్యక్తిలా కనిపిస్తున్నాడని పేర్కొన్నారు. అనారోగ్యం లేదా ఇతర కారణాలతో మరణించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ను సంప్రదించి,ఇన్స్పెక్టర్ ఫోన్ నంబర్లు 8712670761, 9441925903లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## రాచర్ల గొల్లపల్లిలో పోచమ్మపండుగలో బోనంపై రేవంత్ రెడ్డి బొమ్మ

**ఎల్లారెడ్డిపేట మార్చ్ 7( ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో శనివారం రోజు పోచమ్మ బోనాల పండగ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి అభిమాని గోగుర్ శ్రీనివాస్ రెడ్డి బోనంపై రేవంత్ రెడ్డి బొమ్మను తో తయారు చేయించిన బోనము బోనాలతో ఎత్తుకొని ఊరేగించాడు బోనాల పండుగలు ఎంతో ఆకర్షణగా నిలిచింది తిలకించడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళా మణులు రెడ్డి సంఘం నాయకులు ఆసక్తిగా తిలకించారు గోగూరి శ్రీనివాస్ రెడ్డి ప్రతీ పండగకు బతుకమ్మ పండక్కి బతుకమ్మ, బోనాల అప్పుడు బోనము వేసి ప్రజాకర్షణ పొందుతాడు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు బోనం ను తిలకించారు . దొమ్మాట నరసయ్య మర్రి శ్రీనివాస్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి వివిధ నాయకులు తిలకించారు



# ఐఏఎస్‌గా సింగరేణి బిడ్డ

**- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్లో 55వ ర్యాంక్ సాధించిన గుడెల్లి సృజన**
**- ఇప్పటికే గ్రూప్-1లో 35వ ర్యాంకుతో డీఎస్పీ**
**- ఐదో ప్రయత్నంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించిన సృజన**





**రామగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి) :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గుడెల్లి సృజన భారత అత్యున్నత సివిల్ సర్వీసుల్లో ఒకటైన ఐఏఎస్కు ఎంపికై జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన ఆమె యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ)-2025లో దేశవ్యాప్తంగా 55వ ర్యాంక్ సాధించి ఐఏఎస్కు అర్హత పొందింది. యూపీఎస్సీ నిర్వహించిన రాత పరీక్షలు 2025 ఆగస్టులో జరగగా, అనంతరం 2026 ఫిబ్రవరి 27న నిర్వహించిన పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)లో కూడా ప్రతిభ కనబరిచి తుది ఫలితాల్లో ఎంపికైన 958 మంది అభ్యర్థుల జాబితాలో 55వ స్థానం దక్కించుకుంది. ఈ విజయంతో సృజన భారత పరిపాలనా సేవలో చేరేందుకు అర్హత సాధించింది.

### సింగరేణిలో జనరల్ అసిస్టెంట్ గా తండ్రి రాజేశం :

సృజన తండ్రి గుడెల్లి రాజేశం సింగరేణి ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1లో జనరల్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. తల్లి రాణి గృహిణి. సాధారణ కుటుంబంలో జన్మించిన సృజన చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచింది. రామగుండం సెంటినరీ కాలనీలోని వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు చదివింది. అనంతరం హైదరాబాద్ మియాపూర్లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్లో బీటెక్ పూర్తి చేసింది. క్యాంపస్ ప్లేస్మెంట్లో ఉద్యోగ అవకాశం వచ్చినప్పటికీ, తాను కలెక్టర్ కావాలనే లక్ష్యంతో ఆ ఉద్యోగాన్ని వదిలి సివిల్స్కు సిద్ధమైంది. 2018 నుంచి 2022 వరకు ఢిల్లీలో కోచింగ్ తీసుకొని లక్ష్యాన్ని సాధించింది.

### గ్రూప్-1లో 35 ర్యాంకు :

సృజన గతంలో కూడా పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపింది. తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో 35వ ర్యాంక్ సాధించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా ఎంపికైంది. ప్రస్తుతం హైదరాబాద్లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతోంది. గ్రూప్-1 పరీక్షలు రద్దు కావడం వంటి అడ్డంకులు ఎదురైనా నిరాశ పడకుండా ప్రయత్నించి విజయాన్ని సాధించడం ఆమె పట్టుదలను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు ఐఏఎస్గా ఎంపిక కావడం ద్వారా మరో గొప్ప విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

### తండ్రి ఓపెన్ టెన్త్, తల్లి ఓపెన్ డిగ్రీ

సృజన కుటుంబంలో ముగ్గురు సంతానం. పెద్ద అన్న రవితేజ సినీ రంగంలో పనిచేస్తుండగా, చిన్న తమ్ముడు విష్ణుతేజ బీటెక్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసి విజయవాడలో ఉద్యోగం చేస్తున్నాడు. తమ కుమార్తె సివిల్స్లో ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు రాజేశం, రాణి ఆనందం వ్యక్తం చేశారు. తాను ఓపెన్ టెన్త్ చదివానని, తన భార్య ఓపెన్ డిగ్రీ పూర్తి చేసిందని రాజేశం తెలిపారు. చిన్నప్పటి నుంచి కూతురికి చదువు మీద ఆసక్తి ఉండేదని, నేను కలెక్టర్ అవుతాను అని చెప్పిన మాటలను నేడు నిజం చేసిందని ఆనందంగా చెప్పారు. 36 సంవత్సరాలుగా సింగరేణిలో పనిచేస్తున్న తనకు కూతురు ఐఏఎస్ సాధించడం జీవితంలో అత్యంత గర్వకారణమని పేర్కొన్నారు.

### జిల్లాకే గర్వకారణం :

సృజన విజయంతో పన్నూరు గ్రామం సహా పెద్దపల్లి జిల్లాలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామస్తులు ఆమె తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన సృజన ఐఏఎస్గా ఎంపిక కావడం గ్రామీణ ప్రాంత యువతకు ప్రేరణగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆమె కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం పెద్దపల్లి జిల్లాకు గర్వకారణంగా మారింది.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో స్పెషలిస్ట్ వైద్య శిబిరాలు

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**డీఎంహెచ్వో డా. కె. ప్రమోద్ కుమార్.**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 6 (ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్ట్ వైద్య సేవలను అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. మార్చి 6 నుంచి ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరాల్లో గైనకాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మాలజీ, జనరల్ మెడిసిన్, డెంటల్ వంటి విభాగాల నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. సమీప ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే ఈ స్పెషలిస్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరాల షెడ్యూల్ ఇలా

మార్చి 6న రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 7న ఓదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 9న అల్లూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పుట్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 10న జనగాం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-5 (ఇంక్లైన్), 11న రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు లక్ష్మీపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 12న పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు రామగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 13న రామగుండం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 14న అంతర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 16న బాసంతానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 17న బేగంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 18న ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 20న గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 23న గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 24న జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 25న కామాన్పూర్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 26న కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 28న కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 30న మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 31న ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష

## కౌన్సిలర్ ఇప్పపూల మమత – అజయ్ అంగన్ వాడీ కేంద్రంలో అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు

**వేములవాడ,మార్చి,7:ప్రజాజ్యోతి.**

మహిళా, శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. శనివారం వేములవాడ పట్టణంలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం ఒక చిన్నపాటి పండుగ వాతావరణాన్ని తలపించింది. స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల మమత – అజయ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలో భాగంగా ఐదు నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన తొలి ముద్దను తినిపించి అన్నప్రాశన చేశారు. అదేవిధంగా, గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పండ్లు, పూలు మరియు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల మమత మాట్లాడుతూ, తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల బరువును ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలు నిండిన గర్భిణీలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలను వివరించడంతో పాటు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా లు, వార్డు మహిళలు, చిన్నారుల





తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ సౌందర్య, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు

# ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్

## రాజ్యాంగానికి విరుద్ధంగా ఏర్పడిన కన్వీనర్ పోస్టు రద్దు

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి 7:**

అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పార్టీ సీనియర్ నాయకుడు కొండ దయానంద్ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా ఏర్పడిన కన్వీనర్ పోస్టును రద్దు చేస్తూ రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 25న రాష్ట్ర చైర్మన్ ఎం. జావేద్ లతీఫ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పార్టీ రాజ్యాంగంలో లేని కన్వీనర్ పోస్టును రాష్ట్ర కమిటీ అనుమతి లేకుండా జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ ఇటీవల కీ.శే. బండ సురేందర్ రెడ్డి సంతాప సభలో ప్రకటించినట్లు పేర్కొంటూ, ఆ పోస్టును ఏకగ్రీవంగా రద్దు చేయాలని నిర్ణయించారు.

అలాగే పార్టీ రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండ దయానంద్ను రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2024 సెప్టెంబర్ 28న కీ.శే. బండ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభల్లో 13




మంది సభ్యులతో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మార్చి 7న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర చైర్మన్ ఎం. జావేద్ లతీఫ్, ఉపాధ్యక్షులు కట్టంగూరి బుచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండ దయానంద్, ఆర్థిక కార్యదర్శి కె. నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, రాష్ట్ర కమిటీ సభ్యుడు సాగి అజిత్ కుమార్ రావు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రెండు తీర్మానాలను రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.అలాగే 2024 సెప్టెంబర్ 28న రాష్ట్ర మహాసభల్లో ఎన్నికైన రాష్ట్ర కమిటీ యథావిధిగా కొనసాగుతుందని సమావేశంలో స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీలో నిజామాబాద్, మంచిర్యాల జిల్లాల పార్టీ ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షులు, ప్రజా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, అధ్యక్షులు ఎక్స్ఆఫీషియో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అలాగే జాతీయ కమిటీ సభ్యుడు రాష్ట్ర కమిటీకి ఆహ్వానితుడిగా ఉంటారని, రాష్ట్ర కమిటీలో జరిగే ఎన్నికల్లో వారి ఓట్లను పరిగణలోకి తీసుకోబోమని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బుల వసూళ్లు - ఎన్ఎస్యూఐ ఆగ్రహం

**ముస్తాబాద్, మార్చి 7 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 6, 7వ తరగతులు చదువుతున్న విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎన్ఎస్యూఐ నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థులను వివరాలు అడగగా, ఎగ్జామ్ ఫీజు పేరుతో ఒక్కొక్కరికి రూ.100 తీసుకున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా జిరాక్స్ ఖర్చులు, పరీక్ష పేపర్ల కోసం డబ్బులు తీసుకున్నామని చెప్పారు. అలాగే దాతలు ఇచ్చిన టీ–షర్టు సరిపోకపోవడంతో విద్యార్థుల నుంచి రూ.200 వసూలు చేశామని తెలిపారు. అయితే



ఈ సమాధానాలు సరైనవిగా లేవని ఎన్ఎస్యూఐ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి ఈ విధంగా డబ్బులు వసూలు చేయడంపై ఎన్ఎస్యూఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెడ్మాస్టర్, ఎంఈఓగా ఉన్న పాఠశాలలోనే ఈ ఘటన జరగడం ప్రజల్లో అయోమయానికి దారితీస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలల్లా మారుతున్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 1 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ, డబ్బులు వసూలు చేసిన ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్యూఐ నాయకులు డిమాండ్ చేశారు.



# రేవెల్లిలో ముందస్తు మహిళా దినోత్సవం

**చొప్పదండి, మార్చి 7 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ కార్యదర్శి గంగాజమున, మహిళా వార్డు సభ్యులు, ప్రభుత్వ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, సీఏ గ్రూప్ నాయకురాల్లను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరుగురాల అంజయ్య, వార్డు సభ్యులు కొత్తూరు ప్రవీణ్, ఇరుగురాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోను వీడని ఆలుమగల బంధం

**చొప్పదండి, మార్చి 7 (ప్రజా జ్యోతి):**



ఏన్నేనో జన్మల బంధం నీది... నాది అన్నట్లు బార్యభర్తలు చివరి మజిలిలోని మరణంలోను వారి బందం వీడిపోలేదు. భర్త చనిపోయిన ఐదుగంటల లోపే బార్యకూడా నీ మరణంలో తోడుంటానని మరణించింది. ఈ విషాదకర సంఘటన చొప్పదండి మున్సిపాలిటి పరిదిలోని పదమూడో వార్డులో జరిగింది. పోన్నాల లచ్చయ్య(85)శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచాడు. అప్పటికే అనోరోగ్యంతో వరంగల్ ఏంజిఏం ఆసుపత్రిలో చిక్సిత పోందుతున్న ఆయన బార్య పోన్నాల హనుమమ్మ (80)భర్త మరణవార్త తేలుసుకోని రాత్రి పదిగంటలప్రాంతంలో కన్నుమూసింది. వారిపనివారు చేసుకుంటు వారిసంతానం అందించే ఆహారం మందులు స్వీకరిస్తు ఆనందంగా జివిస్తున్నారు. ప్రాణాలను హరించే యమకింకరుల పిలుపు అందుకోని లచ్చయ్య ఏ మనిషికైన తప్పని యమపాశం స్వీకరించారు. భర్తను విడిచి ఉండలేని హనుమమ్మ సైతం యమకింకరుల తో కోట్లాడి యమపాశంస్వీకరించి మరణంలోను భర్తతోడుగా వేళ్ళింది. వృద్దదంపతుల మృతి వారి కుటుంబం లో పెనువిషాదంనింపింది. వాడలో పలువుర్ని కన్నీటిపర్యంతం చేసింది. ఆపదసమయంలో బాదలో ఉన్న కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు సింహాచలం తులసి ప్రభాకర్ కలిసి ఓదార్చారు. ఆ కుటుంబానికి దైర్యం కల్పిస్తు అండంగా ఉంటామని భరోసా కల్పించారు.

# శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో పెన్నుల పంపిణీ

**చొప్పదండి, మార్చి 7 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ, చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, అర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో పెన్నులు పంపిణీ చేశారు. సోల్జర్ కి గన్ను, స్టూడెంట్ కి పెన్ను అనే నినాదంతో శ్రీనివాసుల సేవా సంస్థ ఈ కార్యక్రమం చేపట్టింది. చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారావు మహారాజ్ సత్సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించామని శ్రీనివాసు సేవా సంస్థ బాధ్యులు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినిలకు సన్మానం

**వేములవాడ,మార్చి,7:ప్రజాజ్యోతి.**

చందుర్తిమండలంసనుగులప్రాథమికపాఠశాలలోమార్చి8అంతర్జాతీయమహిళాదినోత్సవాన్నిపురస్కరించుకునిమహిళాఉపాధ్యాయినిలకు శాలువాలతో ఘన సన్మానం చేయడం జరిగినది..

ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులుమ-ంథేష్.కటుకూరి,మాట్లాడుతూఅంతర్జాతీయమహిళాదినోత్సవం,మహిళలసాధికారత,సమాన హక్కులుమరియుసమాజ అభివృద్ధిలోమహిళలపాత్రనుగుర్తుచేసుకుంటూవివిధకార్యక్రమాలు నిర్వహించారు... మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు.

మహిళల హక్కులను పరిరక్షించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరియు విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు.

ఈ సందర్భంగా మహిళల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని, మహిళలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల పోరాటాలకు గుర్తింపుగా, వారి విజయాలను స్మరించుకునే ముఖ్యమైన రోజుగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాతరి నాగమణి, చింతల హరిష్మ, మాదవి, నవ్యలు పాల్గొన్నారు





## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కిడ్స్ కాన్వెంట్ డైరెక్టర్

**వేములవాడ,మార్చి,7:ప్రజాజ్యోతి.:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన భూమి పూజకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి ఈ వీ వేణుగోపాల్ ను వేములవాడ పట్టణానికి చెందిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ అధినేత హసన్ ఫసివుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. హసన్ పసివుల్లాతోపాటు సిరిసిల్ల పట్టణానికి చెందిన బాల్యమిత్రులు న్యాయమూర్తి ఈ వీ వేణుగోపాల్ తో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. హై స్కూలు, కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేసిన సన్నివేశాలను నెమరు వేసుకుని కాసేపు నవ్వుకున్నారు. అనంతరం న్యాయమూర్తి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

## గ్రామాలకు రూ.21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,, మార్చి 7 (ప్రజాజ్యోతి):**



జిల్లాలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.21 కోట్ల 4 లక్షలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన నిధులను జనవరి 13, ఫిబ్రవరి 17, ఫిబ్రవరి 26 తేదీలలో మూడు విడతల్లో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.21.04 కోట్ల నిధులు గ్రామ పంచాయతీలకు అందాయని తెలిపారు. ఇందులో అన్టైడ్ గ్రాంట్ కింద రూ.5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాంట్ కింద రూ.15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని వెల్లడించారు. అన్టైడ్ గ్రాంట్ నిధులను విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిబ్బంది జీతాలు, కార్యాలయ నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తారని తెలిపారు. టైడ్ గ్రాంట్ నిధులను గ్రామాల్లో అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## నేటి నుంచి హెచ్పీవీ సింగిల్ డోస్

# టీకా కార్యక్రమం ప్రారంభం

### 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలి

### డీఎంహెచ్ఓ డా. ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):**

గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) సింగిల్ డోస్ టీకా కార్యక్రమం మార్చి 8 నుంచి ప్రారంభమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా ఈ టీకా వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, రామగుండం జనరల్ ఆసుపత్రి, మంథని, సుల్తానాబాద్ సముదాయ ఆరోగ్య కేంద్రాల బాల వైద్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణలో భాగంగా హెచ్పీవీ సింగిల్ డోస్ టీకా కీలకమని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ టీకాను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అలాగే రామగుండం జనరల్ ఆసుపత్రి, మంథని, సుల్తానాబాద్ సముదాయ ఆరోగ్య కేంద్రాల్లో కూడా టీకా వేస్తారని తెలిపారు. జిల్లాలోని 14 సంవత్సరాల బాలికలు తమ వయస్సును



నిర్ధారించే గుర్తింపు కార్డుతో పాటు తల్లిదండ్రులను వెంట తీసుకుని రావాలని సూచించారు. తల్లిదండ్రుల సమ్మతితో టీకా వేయించుకోవాలని, ఖాళీ కడుపుతో కాకుండా ఏదైనా ఆహారం తీసుకుని రావాలని పేర్కొన్నారు. టీకా వేసుకున్న అనంతరం సుమారు అరగంటపాటు అక్కడే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. శ్రీధర్, కార్యక్రమాధికారులు డా. బి. శ్రీరాములు, డా. బి. కిరణ్ కుమార్, బాల వైద్యులు డా. రవీందర్, డా. నరేష్, డా. శరత్ కుమార్, డా. శివాణి, గణాంక అధికారి సాలమ్మ, వీసీసీఎం అఖిల తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య శిబిరం

గంభీరావుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహించారు. 261 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు సిపిఆర్ పై అవగాహన మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డాక్టర్ లు అభినయ్, పుష్ప, అఖిల్, అరుణ ప్రిన్సిపాల్ వసంత కళాశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.




## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత కార్యక్రమం

### మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

**చొప్పదండి, మార్చి 7 ప్రజా జ్యోతి :**



ప్రజా పాలన- ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యచరణలో భాగంగా చొప్పదండి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు తొగురుమామిడికుంట లో శనివారం సిసి రోడ్లు శుభ్రపరిచి, మురికి కాలువల లోని సిల్ట్ ను తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సరిత వడ్లూరి, కమిషనర్ టీ. మనోహర్ ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్,స్పూన్ బౌల్ తదితర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారినిలు, మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్యూట్ బ్యాగులు, టిఫిన్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఏ .అంజయ్య, మెప్మా టిఎంసి ఎం. అనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్ .శివాని, టిపిఓ ఎం. తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్**

కరీంనగర్ టౌన్,మార్చి 7( ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజులు పేరుతో మరోసారి అబద్ధాలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆరోపించారు. రెండు సంవత్సరాల క్రితం హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు.ప్రజా పరిపాలన పేరుతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఆరు పథకాల పేరుతో లక్షలాది దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే ఇప్పుడు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ ప్రజల వద్దకు వస్తున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇటీవల కరీంనగర్లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించినప్పటికీ సరైన




సమాధానం ఇవ్వలేదని హరిశంకర్ విమర్శించారు. తమ వైఫల్యాన్ని అధికారులపై నెట్టివేయడానికి కాంగ్రెస్ పాలకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

నగరంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, డైలీ వాటర్ సరఫరా నిలిచిపోయి పది రోజులు గడిచినా పట్టించుకునే వారు లేరని ఆరోపించారు. ఎల్ఎండి డెడ్ స్టోరేజ్కు చేరువవుతున్న పరిస్థితిపై సమీక్షించేందుకు కూడా నగరపాలక సంస్థకు సమయం లేకపోవడం దురదృష్టకరమన్నారు. మార్చిలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే రాబోయే వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.

బీసీ రిజర్వేషన్లు, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు వంటి హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నాయకత్వంలో మండుతున్న వేసవిలో కూడా రోజువారీ తాగునీటి సరఫరా జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం బీజేపీ పాలనలో నగర అభివృద్ధి పనులు నిలిచిపోయి పారిశుధ్య పరిస్థితి దెబ్బతిన్నదని విమర్శించారు.ట్యాక్స్ వసూళ్ల పేరుతో ప్రజల ఇళ్లకు తాళాలు వేయడం సరైన పద్ధతి కాదని, ముందుగా కోట్ల రూపాయల బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల నుంచి వసూళ్లు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ ప్రెస్ మీట్లో బీఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, డివిజన్ అధ్యక్షులు తొంటి రాజేందర్, ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, బండి శ్రీకాంత్, నారదాసు వసంతరావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, సత్తినేని శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం

**అండగా నిలిచిన అల్లంకి శ్రీనివాస్**

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు కలవైన రాజేందర్కు పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. పెద్దపల్లి మండలానికి చెందిన రాజేందర్ కొంతకాలంగా పక్షవాతం వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన అల్లంకి శ్రీనివాస్ గతంలోనే రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రస్తుతం రాజేందర్ ఆరోగ్యం మరింత క్షీణించి అచేతన స్థితిలో ఉండటంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి మరోసారి సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాజేందర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సాయంగా రూ.10 వేల నగదును అందజేశారు. కష్టకాలంలో ఉన్న జర్నలిస్టు కుటుంబానికి రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానిక జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. మానవత్వంతో స్పందించి సహాయం అందించిన అల్లంకి శ్రీనివాస్కు రాజేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ముందుండే ఆయన చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# 10న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహాధర్నా

**రెగ్యులర్ చేయాలని డిమాండ్**

**తుల్ల నాగరాజు**

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 10న హైదరాబాద్ సచివాలయం సమీపంలోని టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ (టీవీఏఈ జేఏసీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తుల్ల నాగరాజు తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ సేవా నియమావళి వర్తింపజేయాలని, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే అన్మాన్, స్పాట్ బిల్లింగ్, పీస్ రేట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు.

విద్యుత్ శాఖలో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి 1947 స్టాండింగ్ ఆర్డర్ నిబంధనలను అమలు చేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన ఈ అన్యాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. 2019లో నియమితులైన జేఎల్ఎంలకు సేవా నియమావళి వర్తింపజేసి పదోన్నతులు కల్పించారని, అయితే 20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు గ్రాట్యుటీ, సెలవులు, తెలంగాణ ఇంక్రిమెంట్లు వంటి హక్కులు ఇవ్వకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులర్ చేసిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే అదే రోజు సమ్మె నోటీసు ఇవ్వనున్నట్లు హెచ్చరించారు. కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శాతవాహనలో స్వచ్ఛ భారత్

కరీంనగర్ బ్యూరో, మార్చి 7( ప్రజాజ్యోతి )




శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పది రోజుల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఆవరణలో చేపట్టారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ఆరట్స్ మరియు న్యాయ కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే మన లక్ష్యమని, చెత్తను వేరు చేసి పారవేయడం ద్వారా స్వచ్ఛతను కాపాడాలని సూచించారు. స్వచ్ఛతతో తెలంగాణను, దేశాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యాయ కళాశాల, ఆరట్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులతో కలిసి ఆవరణను శుభ్రం చేశారు. విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ రమాకాంత్ అధ్యక్షతన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి పిచ్చి మొక్కలను తొలగించారు. కామర్స్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి. హరి కాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ తిరుపతి నేతృత్వంలో విద్యార్థులు శ్రమదానం చేశారు. మానేరు డ్యాం సమీపంలోని ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ఆరట్స్ మరియు న్యాయ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి మాట్లాడుతూ స్వచ్ఛతను విద్యార్థులు తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మంచి పర్యావరణాన్ని ఏర్పరచడానికి విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ అబ్రరుల్ భాఖీ, జాతీయ సేవా పథకం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.

# మహిళ దినోత్సవ వేడుకలు

రాయికల్, మార్చి 07 (ప్రజాజ్యోతి)



రాయికల్ పట్టణంలోని మార్కండేయ నగర్ లో గల్లీ కిట్టి పార్టీ సభ్యులు మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించేలా ప్రతి మహిళా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్వేత, రజిత, పుష్పలత, సుమలత, రమ, శాంత, నిరజ, శోభ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# బదనకల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జనరల్ బాడీ సమావేశం

ముస్తాబాద్, మార్చి 7 ( ప్రజా జ్యోతి ):

బదనకల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రణాళికకు సంబంధించి జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయడానికి వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శి మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు కలిసి చర్చించారు. గ్రామ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఒక ప్రాథమిక ప్రణాళికను రూపొందించుకోవడం జరిగింది. అలాగే ప్రతిరోజూ ఒక కార్యక్రమాన్ని అమలు చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణను కూడా రూపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్తో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# వంటగ్యాస్ ధరల పెంపుపై సీపీఎం ఆగ్రహం

### జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపు

కరీంనగర్ బ్యూరో,మార్చి 7 (ప్రజాజ్యోతి )




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.60, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.115 పెంచడాన్ని సీపీఎం కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ధరల పెంపుకు నిరసనగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ పిలుపునిచ్చింది.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో గ్యాస్ ధరలను పెంచడం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై మరింత భారంగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి తెలిపారు.దేశ సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు మోపడం కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానంగా మారిందని ఆయన విమర్శించారు.పెంచిన వంటగ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. గ్యాస్ ధరల పెంపుకు వ్యతిరేకంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఆటోలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్

### పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి 7:

రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించే అంశాన్ని ప్రస్తావించాలని ఆటో జేఏసీ నాయకులు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని కోరారు. ఈనెల 16 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆటో జేఏసీ బృందం మధుసూదన్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించింది. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టేలా అసెంబ్లీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గళం విప్పేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకుడు ఖాదర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మధుసూదన్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆటో యూనియన్ అడ్డాలో నిర్వహించిన సమావేశంలో ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే దస్తగిరి చోటు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు, తాండూరు మండల అధ్యక్షుడు హబీబ్, సాదిక్తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతాం

### : మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ టౌన్,మార్చి 7( ప్రజాజ్యోతి )






తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేలా నగరపాలక సంస్థ పాలకవర్గం కృషి చేస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక రెండో రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 3, 4, 5, 6, 7 డివిజన్లలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా మొదటగా 3వ డివిజన్ విద్యారణ్యపురిలో కార్పొరేటర్ సాదవేని లావణ్యతో కలిసి పారిశుధ్య పనులు నిర్వహించారు. అనంతరం రూ.5 లక్షల నిధులతో సీసీ డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. డివిజన్లో పలు కాలనీల్లో పాదయాత్ర చేపట్టి డ్రైనేజీ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.తరువాత 4వ డివిజన్ దుర్శేడ్ ప్రాంతంలో కార్పొరేటర్ భూపతి రవీందర్తో కలిసి పారిశుధ్య పనులు చేపట్టి రూ.5 లక్షలతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. స్థానిక దుర్శేడ్ ప్రభుత్వ పాఠశాలలో వసతి సౌకర్యాల ఏర్పాటుకు రూ.10 లక్షల నిధులను కేటాయించారు. అలాగే 5వ డివిజన్లో కార్పొరేటర్ గాదె రూపతో కలిసి రూ.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం 6వ డివిజన్ గుంటూరుపల్లిలో మరో రూ.5 లక్షలతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పారిశుధ్య పనులను ప్రారంభించారు.7వ డివిజన్ సదాశివపల్లిలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్తో కలిసి రూ.9 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం డివిజన్లో పలు ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు.

రెండో రోజు కార్యక్రమంలో మొత్తం ఐదు డివిజన్లలో పారిశుధ్య పనులు చేపట్టి డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాలను శుభ్రం చేశారు. డివిజన్లలో ప్రజలు సూచించిన డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నగరంలోని 66 డివిజన్లలో ప్రజల సమస్యలను దశల వారిగా పరిష్కరించి కరీంనగర్ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మొదటి పది రోజుల్లోనే పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు.డివిజన్లలో ఎక్కడ అపరిశుభ్రత లేకుండా మెరుగైన పారిశుధ్య పనులు చేపడతామని, డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించి దెబ్బతిన్న డ్రైనేజీలను మరమ్మతు చేస్తామని తెలిపారు. కొత్తగా నగరంలో విలీనం అయిన గ్రామాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున వాటికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.అమృత్ 2.0 పథకం కింద నీటి సరఫరా పైపులైన్ పనులు చేపడుతున్నామని, పైపులైన్ లేని కాలనీల్లో పైపులైన్ వేయడంతో పాటు అవసరమైన చోట రిజర్వాయర్లు నిర్మించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. అలాగే వీధి దీపాలు లేని చోట కొత్త పోల్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి అవసరాలు తీర్చడం, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం వంటి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఎస్ఈ రాజ్ కుమార్, పారిశుధ్య అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్లో ఎస్సీ సప్లై నిధులతో డ్రైనేజీ నిర్మా ణం



ఎల్లారెడ్డిపేట మార్చి 7 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 14 లక్షల రూపాయల వ్యయం గల డ్రైనే జీ కి బొప్పాపూర్ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్లు భూమి పూజ చేశారు.

# మహాత్మానగర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన కార్యక్రమం



తిమ్మాపూర్ మార్చి 7 ( ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంమహాత్మానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పాఠశాలలో సర్పంచ్ పొన్నాల సంపత్ అధ్యక్షతన పాఠశాల లో శానిటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రిశుభ్రం గా చెత్త ను ఊడిది కార్యక్రమం ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు అలాగే మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కారం

### ఎస్సై సులువ వెంకటేష్.



కాల్వ శ్రీరాంపూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి)

పోలీసులు .ప్రజాప్రతినిధులు సమన్వయంతో. పనిచేసి. ప్రజల సమస్యలు .పరిష్కారం చేయడం సులభం గా. ఉంటుందని. ఎస్సై సులువ వెంకటేష్. లు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పోలీస్ స్టేషన్ ఆవరణలో. సర్పంచ్ ఉపసర్పంచ్ లతో .శనివారం రోజున. సమావేశాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నీలిమ. హెడ్ కానిస్టేబుల్. ఆనంద్. వివిధ గ్రామాల సర్పంచ్. ఉపసర్పంచులు .తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

### కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్బాబు చేతుల మీదుగా ప్రారంభం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):

పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం కింద మంథని మున్సిపాలిటీ పరిధిలో భూమిపూజ నిర్వహించారు. శనివారం నాలుగో వార్డు గంగాపురి ప్రాంతానికి చెందిన దాసరి సంధ్య-మల్లికార్జున్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్బాబు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంథని నియోజకవర్గంలో అర్హులైన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలు గౌరవంగా జీవించేలా సొంత ఇంటి కలను నెరవేర్చే కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి సంధ్య-మల్లికార్జున్ కుటుంబ సభ్యులతో పాటు గంగాపురి యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ మొలుగురి కమల్కు సన్మానం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్గా ఎన్నికైన మొలుగురి కమల్ను పలువురు నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు సాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుమపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, సీఐటీయూ సహాయక కార్యదర్శి సి. పెల్లి రవీందర్, సామాజిక ఉద్యమకారిణి సలిగంటి రామలక్ష్మి, నూరు బి చిలకమ్మ, స్వరూప లక్ష్మి, బోసల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడుగులో అడుగు వేస్తూ అద్భుతాలు సృష్టిస్తోంది మహిళ

వేములవాడ,ఫిబ్రవరి,7 :ప్రజాజ్యోతి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆమె తల్లిగా లాలుస్తుందని, చెల్లిగా తోడుంటుందని, భార్యగా బాగోగులు చూస్తూ దాసిలా పనిచేస్తుందని, కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుందని, అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సుదినమని, యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతాః అని పెద్దలు అన్నారని, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు విహరిస్తారనే ఆర్యోక్తి ఉన్నదని, మహిళ సృష్టికి మూలమని, శక్తి స్వరూపిణి మరియు కుటుంబానికి వెన్నెముకని, ఓర్పు, సహనం, ప్రేమతో కుటుంబాన్ని నడిపిస్తూనే నేడు విజ్ఞాన శాస్త్రం నుండి అంతరిక్షం వరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారని, వంటింటికే పరిమితం కాకుండా ప్రపంచాన్నే ఏలే సత్తా ఉన్న ఆధునిక మహిళా సాధికారత ప్రతి రంగంలోనూ ప్రతిబింబిస్తోందని, మహిళలకు గౌరవం ఇవ్వడం అంటే సమాజ పురోభివృద్ధికి దోహదపడటమేనని, వారి సృజనాత్మకత, సాహసం మరియు ప్రేమ ప్రపంచాన్ని మెరుగుపరుస్తున్నాయని, మగవాడి చదువు అతనికే పరిమితం కానీ ఆడవాళ్ళ చదువు ఇంటికి వెలుగు అని, విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ, ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని, మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదని, స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదని, నేటి ఆధునిక మహిళలు పురుషులతో సమానంగా ప్రగతి వైపు దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పులి శారద,లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ బ్యూరో,మార్చి 7 (ప్రజాజ్యోతి )

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక టి ఎన్ జి ఓ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వాకిడే ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో తల్లి చెప్పిన పాఠాలను గౌరవంగా పాటించే వారు జీవితంలో తప్పకుండా ముందుకు సాగుతారని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః అనే భారతీయ సంస్కృతి స్త్రీలకు ఇచ్చిన గౌరవాన్ని తెలియజేస్తుందని చెప్పారు. ఒకప్పుడు మహిళలు అనేక అన్యాయాలు, అవమానాలు ఎదుర్కొన్నారని, చిన్నపిల్లలకు పాలివ్వడానికి వెళ్లిన తల్లులకు పని గంటల్లో కోత విధించి జీతాలు తగ్గించిన సందర్భాలు కూడా ఉండేవని గుర్తుచేశారు. భ్రూణహత్యలు వంటి దారుణ సంఘటనలు కూడా సమాజంలో చోటుచేసుకున్నాయని అన్నారు.

మహిళలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు వారికి రక్షణగా అనేక చట్టాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం మహిళలకు మేటర్నిటీ లీవ్, పీటర్నిటీ లీవ్, చైల్ కేర్ లీవ్, హెల్త్ కేర్ లీవ్ వంటి ప్రత్యేక సదు-పాయాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. నేడు మహిళలు అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు, డాక్టర్ నుంచి ఇంజనీర్ వరకు, రక్షణ రంగం నుంచి పరిపాలనా రంగం వరకు ప్రతి రంగంలో పురుషులకు దీటుగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవ వేడుకలు, ఆటల పోటీలు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే లకు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ - టీఎన్జీవోల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ డా. వెంకటరమణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, సంఘం నాయకులు లక్ష్మణరావు, శారద, సబిత, సునీత, సరిత, విజయలక్ష్మి, హరిప్రియ, సుస్మిత, శైలజ, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్విందర్ సింగ్, పోలు కిషన్, కోట రామస్వామి, శంకరయ్య, గంగారపు రమేష్, రాజేశ్వరరావు, సూర్యశ్రీ, లత, రాధిక, విజయలక్ష్మి, వీణ, స్వర్ణలత, జ్యోతి శ్రీ, ధనలక్ష్మి, లలిత, మేరీ తదితరులు పాల్గొన్నారు.




అలాగే కమలాకర్, కరుణాకర్, అస్గర్, రాజేష్, భరద్వాజ్, రాజేష్ సాయి తదితర వివిధ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది మహిళా ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్టిజన్ కార్మికుల ధర్నాకు సంపూర్ణ మద్దతు

### టీ ఈ ఈ-1104 యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం విశ్వనాథ్

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ నిర్వహించే ధర్నాకు టీ ఈ ఈ-1104 యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీ జీ ట్రాన్స్కో రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ యూనియ్పు విశ్వాసం ఉంచి ఓర్పుతో ఉన్నందుకు ప్రతి కార్మికుడికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మార్చి 10న నిర్వహించే ధర్నా కార్యక్రమానికి టీ ఈ ఈ-1104 యూనియన్ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లి పరిష్కారం కావాలంటే అందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1104 మంది ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల శ్రేయస్సు, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు కొనసాగుతాయని దుర్గం విశ్వనాథ్ తెలిపారు.

## ఐఏఎస్ గుడెల్లి సృజనకు మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు

రామగిరి, మార్చి 07 (ప్రజాజ్యోతి) :

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంక్ సాధించి విశిష్ట విజయాన్ని నమోదు చేసిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పొన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సెంటినరీ కాలనీకి చెందిన గుడెల్లి సృజన తల్లిదండ్రులు రాజేశం రాణిలను తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అభినందించారు. జేఎన్టీయూ మంథని ఇంజినీరింగ్ కళాశాలలో 2018లో బీటెక్ పూర్తి చేసిన సృజన కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ సృజన తల్లిదండ్రులను కలిసి, ఫోన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడించారు. తమ కుమార్తె మీరు కృషి చేసి తీసుకొచ్చిన జేఎన్టీయూ మంథని ఇంజినీరింగ్ కళాశాలలో చదివి ఈ స్థాయికి చేరుకోవడం తమ కుటుంబానికి ఎంతో గర్వకారణమని సృజన తల్లిదండ్రులు మంత్రి శ్రీధర్ బాబుకి తెలిపారు. అలాగే గత సంవత్సరం గ్రూప్-1 ద్వారా ఎంపికై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ ఆర్డర్లు అందుకుని ప్రస్తుతం డీఎస్పీ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విషయాన్ని కూడా వారు శ్రీధర్ బాబుకు వివరిస్తూ వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సృజన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# అల్లిపూర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

సుల్తానాబాద్ మార్చ్ 7 ( ప్రజా జ్యోతి )

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతోందని పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో శనివారం రూ.26.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే సుమారు రూ.30 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేగడి మద్దికుంట, అల్లిపూర్, మియాపూర్ గ్రామాల ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో నిధుల కొరతతో వినియోగంలో లేని పాత ఆరోగ్య కేంద్రాన్ని రూ.6.50 లక్షలతో మరమ్మతులు చేసి మళ్లీ ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.



గడిచిన రెండు సంవత్సరాల కాలంలో అల్లిపూర్ గ్రామంలో సుమారు రూ.1.40 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.20 లక్షలతో గ్రామంలో రహదారి నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని స్పష్టం చేశారు. అల్లిపూర్ గ్రామ రైతులకు సన్న వడ్లకు బోనస్గా రూ.69,08,200 రైతుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు వడ్లకు బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మినుపాల ప్రకాశ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలక సతీష్ గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్, వార్డు సభ్యులు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.




## తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు నిరసన

గంభీరావుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి) :

గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి శనివారం రోజున తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కోడె రమేష్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహసిల్దార్ ద్వారా ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడుస్తున్న రైతులకు ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటికీ వరకు మూడు పంటలకు బాకీ పడ్డ రైతు బారోసాను వెంటనే విడుదల చేయాలి. కౌలురైతుకూలీలకు ఇస్తామన్న 12 వేల రూపాయలను వెంటనే చెల్లించాలి. వృద్ధులకు ఇస్తామన్న 4000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి మరియు మహిళలకు ఇస్తామన్నా 2500 పెన్షన్ వెంటనే అమలు చేయాలి అని500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ వెంటనే చెల్లించాలి. గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులైన వారికి అందించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందింది. అని తహసిల్దార్ కు కోడి రమేష్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వారితో సెల్ వాజిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ కార్యదర్శి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తిరుపతి పిట్ల రాజేష్ మహేష్ రాకేష్ నవీన్ తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





## పరిసరాల సుబ్రతే ప్రగతికి సోపానం కాబట్టి ప్రజలందరూ స్వచ్ఛ లింగాపూర్ను తయారు చేద్దాం

### 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి

రామగుండం ప్రజాజ్యోతి మార్చి 7

రామగుండం టౌన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈరోజు 29వ డివిజన్ లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ స్వచ్ఛ రామగుండం కార్యక్రమం 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఆధ్వర్యంలో జరిగింది

ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రజిని రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రజలకు చాలా మంచి చేస్తుందని డివిజన్లోని పరిసరాలు పరిశుభ్రత ఉంచడానికి ఇదొక మంచి అవకాశం అని ప్రజలందరూ కార్యక్రమంలో పాలుపంచుకొని మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ పట్టణం బాగుంటే జిల్లా బాగుంటది జిల్లా బాగుంటే రాష్ట్రం బాగుంటది రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటది కాబట్టి ప్రజలందరూ కూడా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ప్లాస్టిక్ ను నిషేధిస్తూ చెత్తను మున్సిపల్ వాహనంలోనే వేయాలని చుట్టుపక్కల ఎక్కడ కూడా పడవేయరాదని ప్రజలందరూ కూడా తమకు సహకరించాలని తప్పకుండా ఈ డివిజన్ ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతానని మొదటి కార్యక్రమం పాఠశాల నుండి మొదలు పెట్టామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంగ, మున్సిపల్ సూపర్వైజర్ సోమేశ్, ఇంచార్జ్ ఐలేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఆర్. పి. వనజ, భారతి, ఏఎన్ఎం ఉమా, ఆశా వర్కర్ మంజుల, అంగన్వాడి టీచర్ అరుణ, ఉపాధ్యాయులు సంజీవ్, స్వర్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలువిద్యలో సత్తా చాటిన కోడారి శ్రీహన్ష్

### రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి):

విలువిద్యలో ప్రతిభ కనబర్చిన కూనరం గ్రామానికి చెందిన విద్యార్థి కోడారి శ్రీహన్ష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-10, అండర్-13, అండర్-15 విభాగాల పోటీల్లో అతడు ప్రతిభ కనబర్చాడు.

ఈ పోటీల్లో అండర్-10 విభాగంలో పెగడపల్లి సన్షైన్ లెర్నింగ్ స్కూల్కు చెందిన శ్రీహన్ష్ ఉత్తమ ప్రదర్శనతో మార్చి 8న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.

శ్రీహన్ష్ తండ్రి కోడారి సంపత్ మంథని ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కూడా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ వద్ద శిక్షణ పొంది 18 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రీహన్ష్ కూడా అదే గురువు వద్ద శిక్షణ పొందుతూ విలువిద్యలో ప్రతిభ కనబరుస్తున్నాడు.

తండ్రి జాతీయ స్థాయి క్రీడాకారుడిగా రాణించగా, కుమారుడు కూడా అదే బాటలో ముందుకు సాగుతుండటంపై కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్తో పాటు నిర్వాహకులు మహేందర్, సంతోష్ హర్షం వ్యక్తం చేశారు.

## హెచ్పీవీ వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ బ్యూరో,మార్చి 7( ప్రజాజ్యోతి )

జిల్లాలో 14-15 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లల్లో గర్భాశయముఖ ద్వార క్యాన్సర్ నివారణ కోసం వేయనున్న హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను శనివారం ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీతో కలిసి అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో హెచ్పీవీ వ్యాక్సిన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆడపిల్లలకు గర్భాశయముఖ ద్వార క్యాన్సర్ నివారణ కోసం ఇవ్వనున్న హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రాజగోపాల్, పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియా, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు






## జిల్లా ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సేవలందిస్తున్న మహిళా సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. వేడుకల్లో భాగంగా జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ మహిళా సిబ్బందిని అభినందిస్తూ, వైద్య రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నివాస వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ అధికారి జమునతో పాటు మహిళా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఔషధశాఖ, ప్రయోగశాల సిబ్బంది, సహాయక సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా త్రింశత్ వైభవం వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో,మార్చి 7 (ప్రజాజ్యోతి )





స్థానిక మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో త్రింశత్ వైభవం పేరిట నిర్వహిస్తున్న 30వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే బోనాలు, భారతీయ సాంప్రదాయాలను ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు, ఆదివాసీ మరియు గిరిజన తెగల కళా వైభవాన్ని చూపించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసంతో చేసిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ పారమిత పాఠశాలలో విద్యనభ్యసించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు తమను ఉన్నత స్థానాలకు చేర్చాయని, గురువుల పట్ల ఎప్పటికీ ఋణపడి ఉంటామని భావోద్వేగంగా తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలలోని పాఠాలు కేవలం మార్కులకే



పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక వికాసానికి, వ్యక్తిత్వ అభివృద్ధికి ఉపయోగపడాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలను పెంపొందించాలనే లక్ష్యంతో పారమిత పాఠశాల ప్రారంభించి ముప్పై సంవత్సరాల్లో అనేక మైలురాళ్లను సాధించిందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకలను పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు యూట్యూబ్ ద్వారా వీక్షించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని విద్యతో అనుసంధానించుకుని, సాంస్కృతిక మరియు నైతిక విలువలను పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, సాంస్కృతిక ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గీర్వాణి విద్యాలయంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

చొప్పదండి, మార్చి 7 (ప్రజా జ్యోతి):



చొప్పదండి గీర్వాణి విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ముందస్తుగా శనివారం వైస్ ప్రిన్సిపాల్ అందుర్తి లత ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీన మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటామని అన్నారు.మహిళలు హక్కులు విజయాలు సాధించుకొని, సమాజాభివృద్ధిలో వారి పాత్రను గుర్తుచేసే రోజని తెలిపారు. మహిళలు కళ, సాహిత్యము, రాజకీయ, విద్య, వైద్య అన్ని రంగాలన్నింటిలోనూ ముందంజలో ఉండాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు తమ తమ ప్రతిభ ప్రదర్శనలలో పాల్గొన్నారు. కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం ఐటీఐలో స్వల్పకాలిక నైపుణ్య కోర్సులు

రామగుండం ,(ప్రజాజ్యోతి), మార్చి 7: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం ప్రభుత్వ ఐటీఐలో ఆరు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రారంభించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ ఈ. సురేందర్ తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఈ కోర్సులు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సుల్లో సిఎన్సి లాథ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, సిఎన్సి మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ అవగాహన, జూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్ (ఆర్క్ వెల్డింగ్), ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవి) ప్రాథమిక కోర్సు, సిపిడి ఆధారంగా జూనియర్ ప్రొడక్ట్ డిజైనర్ (2డీ, 3డీ ఫిక్చర్స్) వంటి కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కోర్సుల్లో చేరదలచిన అభ్యర్థులు రామగుండం ప్రభుత్వ ఐటీఐను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణాధికారి పి. విశ్వనాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డే రాజయ్యకు ఘన నివాళి

ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), మార్చి 7:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో దొడ్డే రాజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా ఫౌండేషన్ సభ్యులు హాజరై ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ సూచనల మేరకు ఫౌండేషన్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు జుమ్మిడి అశోక్, చీమల ఆనంద్, జుమ్మిడి శాంతి కుమార్, కుటుంబ సభ్యులు దొడ్డే శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కఠిన చర్యలు

**ఒక్కరికి జైలు శిక్ష**

**40 మందికి జరిమానా**

పెద్దపల్లి ప్రతినిధి , మార్చి 7 (అగ్నిధార):

మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్లపై ప్రమాదాలకు కారణం కాకుండా ఉండేందుకు చట్టపరంగా కఠిన శిక్షలు విధిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 41 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన సెకండ్ క్లాస్ ఇన్చార్జి జడ్జి మంజుల తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాంతినగర్కు చెందిన ఒకరికి ఒకరోజు జైలు శిక్ష విధించగా, మిగతా 40 మందికి మొత్తం రూ.37,200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి**

కొనరావుపేట:మార్చి.07(ప్రజాజ్యోతి)

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో ఏంపీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలు పంచాయతీల ద్వారానే చెల్లించాలని మార్చి 2న జారీ చేసిన మెమోను రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పీఆర్సీ పరిధిలోకి తీసుకు రావాలని, గ్రీన్చానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతా లలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యా సమస్యలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస వేతనాలు అందజేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కమిటీ సభ్యులు బత్తుల రమేష్, దేవయ్య, నర్సయ్య, రాజు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పాపక్కపల్లిలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

జమ్మికుంట, మార్చి07 ( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని గ్రామ పాలక మండలి సభ్యులు జమ్మికుంట తహశీల్దార్ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని స్మశానవాటిక వద్ద సుమారు రెండు ఎకరాల భూమి, బతుకమ్మ కుంట సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని అధికారులకు వివరించారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సంబంధిత అధికారులను పంపించి భూమిపై సర్వే నిర్వహించి, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రక్షించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాపక్కపల్లి సర్పంచ్ గాజునివేన లక్ష్మి - అయిలయ్య, ఉప సర్పంచ్ పుట్టకొక్కుల రాజు, వార్డ్ సభ్యులు ముత్యాల మల్లేష్, శనిగరపు తిరుపతి, బండారి లవకుమార్, వోల్లాల కోమల - రవి, అడ్డాల రవళి - తిరుపతి, గొడుగు స్వప్న జ్యోతి - సుమన్, లింగాల రమ- తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# లోటస్ పాండ్ పాఠశాలలో మహిళలకు ఘన సన్మానం

జమ్మికుంట, మార్చి07 ( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు ముందుండి నాయకత్వం వహిస్తూ సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నారని అన్నారు. మహిళల సాధికారత, విద్య ప్రాముఖ్యత, సమాన హక్కులపై అవగాహన కల్పిస్తూ పలువురు ప్రసంగించారు. మహిళలు విద్య, ఉద్యోగాలు, సామాజిక సేవా రంగాల్లో ముందుకు సాగుతూ



సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ లక్ష్యాలను సాధించాలని, సమాజంలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మాతృమూర్తులకు, మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు అందించి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల లోటస్ పాండ్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ పాఠశాలలో పిల్లలను చదివిస్తున్న సుమారు వందమంది తల్లులు హాజరై మహిళా సాధికారత గురించి చర్చించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచినవారికి బహుమతులు కూడా అందజేశారు. మహిళా టీచర్లకు పాఠశాల తరపున బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి,పాఠశాల టీచర్లు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 నుండి 13 వరకు నాలుగు రోజులు వార్డు సభ్యులకు శిక్షణ

ఎంపీడీవో .కలికోట రామ్మోహన చారి.

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి)



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్ సమావేశ మందిరంలో .ఈ నెల 9 నుండి .13 వరకు. నాలుగు రోజులపాటు .క్రింది గ్రామాల్లో గల వార్డు సభ్యులకు .శిక్షణ కార్యక్రమాన్ని. నిర్వహించనున్నట్లు. ఎంపీడీవో కలికోట రామ్మోహనచారి. శనివారం రోజున తెలిపారు. ఇందులో. ఆరె పల్లె. చిన్న రాతుపల్లి. ఇదిలాపూర్. ఇప్పలపల్లె. కిష్టంపేట్. మల్యాల. మీర్జంపేట్. మొట్లపల్లి .పెగడపల్లి. శ్రీరాంపూర్ .తారుపల్లి. గ్రామాల నుండి 113 మంది వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు. ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి. వార్డు సభ్యులు. హాజరై .శిక్షణ పొందాలని .ఆయన సూచించారు.

## సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కారం

ఎస్సై సులువ వెంకటేష్.

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి)



పోలీసులు .ప్రజాప్రతినిధులు సమన్వయంతో. పనిచేసి. ప్రజల సమస్యలు .పరిష్కారం చేయడం సులభం గా. ఉంటుందని. ఎస్సై సులువ వెంకటేష్. లు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పోలీస్ స్టేషన్ ఆవరణలో. సర్పంచ్ ఉపసర్పంచ్ లతో .శనివారం రోజున. సమావేశాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నీలిమ. హెడ్ కానిస్టేబుల్. ఆనంద్. వివిధ గ్రామాల సర్పంచ్. ఉపసర్పంచులు .తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

మేడిపల్లి మార్చి 7 (ప్రజా జ్యోతి )

మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కొక్కెర గంగామణి (29) అనే వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.గంగామణి భార్య అంజయ్యకు సుమారు 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వీరికి ఉన్న కొడుకు వేదాన్ష్కు ఆటిజం (మందబుద్ధి) ఉండటంతో గత ఐదేళ్లుగా అతని ఆరోగ్యం బాగాలేదని గంగామణి తీవ్రంగా బాధపడుతూ మానసిక ఆవేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో జీవితం మీద విరక్తి చెంది శనివారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో ఆమె నివసిస్తున్న ఇంట్లోని ఒక గదిలో సీలింగ్ ఫ్యాన్కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తండ్రి కాసాడి నడిపి గంగారం, తక్కలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ఉన్నత లక్ష్యాలకు చేరాలంటే విద్యార్థులు శ్రమించాలి

నాచుపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విద్యార్థులతో కలిసి భోజనం వసతులపై ఆరా



కొడిమ్యాల, మార్చి 07,(ప్రజాజ్యోతి):

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే నిరంతరం కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. శనివారం కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలను పరిశీలించి స్టోర్రూమ్లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర సరుకులను తనిఖీ చేసి రికార్డులు చూశారు. అనంతరం పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెస్ కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని తెలిపారు.

విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు తెలుసుకున్నారు. చదువుపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం, వసతులపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపివో మదన్ మోహన్, ఎంపిడివో స్వరూప రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్డం హై స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రాయికల్, మార్చి 07 (ప్రజా జ్యోతి)



స్థానిక విజ్డం ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినిలు సమాజంలో మహిళలు, ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు వివిధ రకాల వేషధారణలతో, నృత్యాలతో కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ మున్సిపల్ నూతన రెండవ కార్యవర్గం హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ,మహిళా సాధికారతే లక్ష్యంగా ఉన్న మన దేశంలో మన రాయికల్ మున్సిపాలిటీ లో 12 కౌన్సిలర్ స్థానాల్లో 7 మంది మహిళలు ఉండడం నిజమైన మహిళా సాధికారత అని, ప్రతి మగవారి విజయం వెనుక మహిళ ఉంటుందనేది నా నిజజీవిత అనుభవమని,మహిళల గౌరవం, సమానత్వం మరియు హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని,మహిళలు కుటుంబానికి, సమాజానికి పునాది.

వారి ప్రేమ, త్యాగం, ధైర్యం మరియు కృషి సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు.మున్సిపల్ చైర్మన్ కటకం రవి మాట్లాడుతూ తన చిన్నతనం నుండి ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఇప్పుడు ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, తన ఒడిదుడుకుల జీవిత ప్రయాణం లో తన భాగస్వామి పాత్ర అనిర్వచనీయమని అన్నారు. వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మహిళ వార్డు కౌన్సిలర్ లు తోపారపు ప్రశాంతి, కూనారపు మానస భూమేష్,వేముల మౌనిక రాము,ఎలిగేటి లతిక అనిల్, బత్తిని మహేశ్వరి నాగరాజు మచ్చ గంగ లక్ష్మీలు పాల్గొని వారి జీవితాల్లో మహిళలు గా ఎదురుకున్న సమస్యలు, వాటిని అధిగమించే సూచనలు, విద్యార్థులు వారి జీవితాల్లో నిర్దేశించుకోవాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య నిపుణురాలు డాక్టర్ శ్వేత చొల్లంకి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పాఠశాలలోనే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాకారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. చిన్న బెజ్జాల్ సర్పంచ్ బొంతల లక్ష్మి భూమన్న పాల్గొని మహిళల యొక్క గొప్పతనం ఉదయం నుండి రాత్రి వరకు వారు పడే కష్టాలను గురించి వివరించారు.మున్సిపల్ కౌన్సిలర్ లను,మహిళా ఉపాధ్యాయులను,కర్మచారినుల ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు భూక్య రాకేష్ నాయక్, పుప్ర శ్రీధర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు.